నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్ - నిర్మల్
5 | నిజామాబాద్ గురువారం 2 జనవరి 2025 | ADILABAD NIRMAL

కేటీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ముథోల్ బీఆర్ఎస్ నాయకులు

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

కేటీఆర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

బోథ్/భైంసా, జనవరి 1 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిశారు. హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముథోల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు విలాస్ గాదేవార్, లోలం శ్యాంసుందర్, డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, డా. చైతన్య, తదితరులు కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఆర్టీలది న్యాయమైన డిమాండ్

విరాళం అందిస్తున్న జాదవ్ కపిల్

ఉట్నూర్, జనవరి 1 : ఐటీడీఏ పరిధిలో పనిచేసే సీఆర్టీలది న్యాయమైన డిమాండ్ అని బంజారా యువ సేన రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు కిరణ్ జాదవ్, కపిల్ జాదవ్ అన్నారు. బుధవారం ఉట్నూర్‌లోని ఐటీడీఏ ఎదుట నిర్వహిస్తున్న దీక్ష శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్టీలకు మినిమమ్ స్కేల్, ఉద్యోగ భద్రత, హెల్త్ ఇన్సురెన్స్ అవకాశం కల్పించాలన్నారు. వారి సమస్యల పరిష్కారానికి ఒక రిటైర్డ్ ఐఏఎస్‌తో కమిటీ వేయాలన్నారు. అనంతరం సీఆర్టీలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమేశ్వర్, వసంత్, వినంత్, ఇందల్, ముని నాయక్ ఉన్నారు.

పత్తి ధరలో కోత

నాణ్యత పేరిట క్వింటాలుకు రూ.50 ధర తగ్గించిన సీసీఐ

- నష్టపోతున్న పత్తి రైతులు

ఆదిలాబాద్ మార్కెట్‌యార్డులో పత్తి విక్రయాలు

పత్తి ధరల సూచిక

ఆదిలాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ) : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వాకంతో ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. రైతులకు అండగా నిలవాల్సిన సీసీఐ నాణ్యత పేరిట పంట ధరలో కోత విధిస్తూ పక్కా వ్యాపార సంస్థలా వ్యవహరిస్తున్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పత్తి పంటకు క్వింటాలుకు రూ.7521 మద్దతు ధర ప్రకటించగా సీసీఐ ఆ మేరకు ధర చెల్లించి రైతులను ఆదుకోవాల్సి ఉన్నది. కానీ నాణ్యత పేరిట ధరను క్రమంగా తగ్గిస్తున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల పాటు పలు నిబంధనల ప్రకారం తేమ శాతం 8లోపు ఉంటేనే మద్దతు ధర చెల్లించిన సీసీఐ మంగళవారం నుంచి క్వింటాలుకు రూ.50 తగ్గించింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నిర్ణయం ఫలితంగా నష్టపోతున్నామని జిల్లాలో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పంట నాణ్యత సాకుతో ధరలో కోత

జిల్లాలో వానకాలంలో 3.85 లక్షల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారు. 40 లక్షల క్వింటాళ్ల పత్తి విక్రయానికి వస్తుందని అంచనా వేసిన అధికారులు సీసీఐ ఆధ్వర్యంలోకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు నెలలుగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. మంగళవారం నుంచి పంట నాణ్యత పేరిట మద్దతు ధరను సీసీఐ రూ.50 తగ్గించి క్వింటాలుకు రూ.7471తో కొనుగోలు చేస్తున్నది. దూది పింజ పొడవు సరిగా రాకపోవడంతో సీసీఐ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో రైతులు సగం పంటను తీయలేదు. పంట నాణ్యత విషయంలో సీసీఐ అధికారులు తీసుకున్న నిర్ణయంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అండగా నిలవాల్సిన సీసీఐ కార్పొరేట్ సంస్థగా మారిందన్నారు. ధర విషయంలో పునరాలోచించాలని రైతులు కోరుతున్నారు.

❖ సీసీఐ నిర్ణయంతో రైతులకు నష్టం

నేను 10 ఎకరాల్లో పత్తి సాగు చేశాను. పంటలో తేమ 8 నుంచి 12 శాతం ఉంటేనే కొనుగోలు చేస్తున్నారు. ఒక్క పాయింట్ ఎక్కువ ఉన్న తీసుకోకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించి రైతులు నష్టపోతున్నారు. కొన్ని రోజులుగా జిల్లాలో చల్లటి వాతావరణం కారణంగా పంటలో తేమ ఉండకుండా ఆరబెట్టుకుని మార్కెట్‌యార్డుకు తీసుకువస్తున్నాం. ఇప్పుడు ధర రూ. 50 తగ్గించారు. నేను 20 క్వింటాళ్ల పత్తిని అమ్మడానికి తీసుకువచ్చాను. ధర తగ్గించడంతో నష్టపోవాల్సి వస్తుంది.

- రాజాగౌడ్. రైతు, సాంగ్వి, బేల మండలం

❖ తేమ ఎక్కువ ఉందని తిప్పిపంపిండ్రు..

నేను 8 ఎకరాలను కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశాను. 18 క్వింటాళ్ల పత్తిని విక్రయించడానికి ఆదిలాబాద్ మార్కెట్‌యార్డుకు తీసుకువచ్చాను. సీసీఐ సిబ్బంది తేమను పరిశీలిస్తే 11 శాతం తేమ వచ్చింది. మార్క్‌ఫెడ్ జిన్నింగ్‌కు పోయి ఖాళీ చేయమని చీటీ రాశారు. అక్కడికి పోతే సగం లోడ్ ఖాళీ చేసి మిగతా సగం పంటలో తేమ ఎక్కువగా ఉందని వాపస్ తీసుకపొమ్మని చెప్పారు. మిగిలిన 8 క్వింటాళ్ల పంటను తక్కువ ధరకు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించాను. ఇప్పటికే తేమ శాతం కారణంగా నష్టపోతున్న రైతులు ధర తగ్గించడంతో మరింత నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొన్నది.

- దేవన్న, కౌలు రైతు, ఆర్లి, ఆదిలాబాద్ రూరల్ మండలం

నిర్మల్ క్లబ్‌పై పోలీసుల దాడి

- అనుమతి లేకుండా డీజే ఏర్పాటు, ఆర్కెస్ట్రా నిర్వహణ
- యువతుల నృత్యాలపై సీరియస్
- నిర్వాహకులపై కేసు నమోదు

నిర్మల్ అర్బన్, జనవరి 1 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ క్లబ్‌పై మంగళవారం రాత్రి పట్టణ పోలీసులు దాడులు చేసి అనుమతి లేకుండా నిబంధనలు విరుద్ధంగా వేడుకలు నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా మంగళవారం రాత్రి 11 సమయంలో డిసెంబర్ 31 వేడుకలను నిర్వహిస్తున్నారన్న సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకొని తనిఖీలు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి కొంత మంది యువతులను ఇక్కడికి రప్పించి ఆట పాటలు నిర్వహించడం, జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నప్పటికీ వందల సంఖ్యలో జనాలు ఒకచోట గుమిగూడేలా వేడుకలు నిర్వహించడం, చుట్టు పక్కల వారికి ఇబ్బంది కలిగించేలా డీజే వాడడం, అనుమతి లేకుండా ఆర్కెస్ట్రా నిర్వహించినందుకు నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జిల్లాలో గతంలో ఇలాంటి ఈవెంట్లు ఎప్పుడూ జరగలేదని ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

విద్యార్థులతో అల్పాహారం తింటున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, జనవరి 1 : నూతన సంవత్సరంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కేజీబీవీ విద్యార్థులతో కలిసి ఉదయం అల్పాహారం స్వీకరించారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వారికి బహుమతులను అందించారు.

ఆదిలాబాద్‌లో సెల్ఫీ దిగుతూ నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

సెల్ఫీలు దిగి..సీఎంకు పంపించి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన
- నిర్మల్‌లో గాంధీజీ విగ్రహానికి వినతి

ఎదులాపురం, జనవరి 1 : సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ బుధవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆదిలాబాద్ ఎన్టీఆర్ చౌక్‌లో 'సెల్ఫీ విత్ సీఎం' పేరుతో వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ వద్ద సెల్ఫీ దిగారు. సీఎంకు ఎక్స్ ద్వారా సెల్ఫీ చిత్రాలను పంపించారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను విరమించి, ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. అప్పటి వరకూ ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రియాంక, నాయకులు ధరమ్ సింగ్, పార్థసారథి, ప్రశాంత్ రెడ్డి, కేశవ్, దేవదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ విగ్రహానికి ఉద్యోగుల వినతి

నిర్మల్ అర్బన్, జనవరి 1 : తమ న్యాయమైన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగ, ఉపాధ్యాయులు చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంగాధర్, రాజారత్నం, నరేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌లో గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

పేదలకు అండగా బీఆర్ఎస్


కేక్ కట్‌చేసి మాజీ మంత్రి జోగురామన్నకు తినిపిస్తున్న రాజుగూడ గ్రామస్తులు

- మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం,జనవరి 1: ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా పేదల పక్షాన ఉంటూ బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న అన్నారు. ఆదిలాబాద్ గ్రామీణ మండలంలో బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. మండలంలోని రాజుగూడలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన జోగు రామన్నకు గ్రామస్తులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జోగురామన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేలా బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు ఇలాంటి పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ అభ్యున్నతికి విశేష కృషి చేశామని గుర్తుచేశారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న బృహత్ సంకల్పంతో జిల్లా కేంద్రంలో ఐటీ టవర్‌ను ఏర్పాటు చేసి వందల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాయని పేర్కొన్నారు. ఈ పటేల్ సీడం బాబురావు, మెట్టు ప్రహ్లాద్, గండ్రత్ రమేశ్, సేవ్వా జగదీశ్, కొమ్ర రాజు, పరమేశ్వర్, అప్కామ్ గంగయ్య, సుదర్శన్, గేడం రాము, జంగు బాపు, కనక రమణ, కొత్తపల్లి సంతోష్, భూమన్న, ఆత్రం వెంకటేశ్, మోతీరాం, భూమన్న, బట్టు సతీశ్, సురేందర్, ఉగ్గే విఠల్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటిన రామన్న..

బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జైనథ్, బేల మండలాల నాయకులు, ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ సంఘాల నాయకులతో పాటు ఉపాధ్యాయ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు, కార్మిక కర్షక సంఘాలు మాజీమంత్రి జోగు రామన్నని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో కార్యకర్తలు, నాయకుల తోకి కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెట్టు ప్రహ్లాద్, గండ్రత్ రమేశ్, కొండ గణేశ్, ధమ్మపాల్, అశోక్ స్వామి, పందిరి భూమన్న, వెనుగంటి ప్రకాశ్, స్వరూపారాణి, కరుణ, సురేందర్, బట్టు సతీశ్ ఉన్నారు.

సివిల్ సప్లయీస్ హమాలీల సమ్మె బాట

- కూలి రేట్లు పెంచాలని డిమాండ్

ఎదులాపురం/భైంసా, జనవరి, 1: సివిల్ సప్లయీస్ హమాలీలకు ఇచ్చిన హామీలతో పాటు గతంలో పెంచుతామన్న కూలి రేట్లపై ఒప్పంద జీవోను రాష్ట్ర కమిషనర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో సమ్మె చేపట్టారు. బుధవారం ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోని సివిల్ సప్లయీస్ గోదాం వద్ద హమాలీలు సమ్మె చేపట్టారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ మాట్లాడుతూ 2024 జనవరి 1న సివిల్ సప్లయీస్ కమిషనర్ హమాలీలతో సమావేశం నిర్వహించి పలు ఒప్పందాలు చేశారన్నారు. రేట్ల పెంపుతో పాటు పలు సమస్యలపై జీవోను విడుదల చేస్తామని చెప్పి ఏడాదైనా పట్టించుకోవడం లేదన్నారు. కమిషనర్ తీరుకు వ్యతిరేకంగా సమ్మె చేపట్టాల్సి వచ్చిందన్నారు. సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామన్నారు. నాయకులు సిర్ర దేవేందర్, రాజేందుల రాజు, హమాలీ యూనియన్ నాయకులు సలీం, మోసిన్, రాజేందర్, రమేశ్, పొచ్చన్న తదితరులున్నారు. భైంసాలోని ఎంఎల్ఎస్ పాయింట్ ఎదుట హమాలీలు సమ్మె చేపట్టారు. రేట్లు పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు.

ఆదిలాబాద్ సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులతో నాయకులు

భైంసాలో సమ్మెలో హమాలీలు

నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి

కలెక్టర్‌కు పెన్నులు, నోట్‌బుక్కులు అందజేస్తున్న జడ్పీ సీఈవో, అధికారులు

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, జనవరి 1 : కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా ఆకాంక్షించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్‌ను అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు కలిసి నోట్‌బుక్స్, దుప్పట్లను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. తన సూచన మేరకు బుక్స్, దుప్పట్లు ఇవ్వడం సంతోషకరమని, వీటిని పేద విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. అనంతరం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించనున్న జంగుబాయి జాతర పోస్టర్‌ను కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, సీపీవో, డీఎల్పీవో, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, డీడీలు, సిబ్బంది, లయన్స్‌క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లోకి మాజీ ఎంపీటీసీ మహేశ్‌రెడ్డి

సోన్, జనవరి 1 : నిర్మల్ మండలం రత్నాపూర్‌కాండ్లీ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు మహేశ్‌రెడ్డి బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేశారు. బుధవారం నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రాంకిషన్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్‌రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ లక్ష్మణచాంద, మామడ మండలాధ్యక్షులు కే.కృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో కండువా కప్పి పార్టీలోకి మాజీ ఎంపీటీసీ మహేశ్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న కేటీఆర్